# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 28 జనవరి 2025 : పేజీలు 8


## నూతన శ్రీ పంచముఖ విష్ణుగణపతి స్వామి దేవస్థానం కరపత్రాల ఆవిష్కరణ



**రాజంపేట రూరల్ ,మేజర్ న్యూస్:** రాజంపేట మండలం యం. జి పురం పంచాయతి లో నూతనంగా నిర్మించిన శ్రీ పంచముఖ విష్ణుగణపతి స్వామి దేవస్థానం లో మూడు రోజులుపాటు వేడుకగా జరగనున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. 1వ తేది ఉదయం 10-30 లకు గణపతి పూజ సృష్టి పుణ్య వాహచనం,రక్షబంధన ధారణ పంచగవు ప్రాశన,కలశస్థాపన సర్వదేవతా పూజలు,అగ్ని ప్రతిస్థాపన విలాది వాసం! ప్రధానహోమములు, సర్వదేవతా హోమములు, నీరాజన మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి,మంగళ హారతి,తీర్ధ ప్రసాద విని యోగం నిర్వహించనున్నారు. ఆదివారం 2వతేదీ చతుర్వేదస్వస్తి మంగళహారతి పెద్ద ప్రసాద వినియోగం నిర్వ హించనున్నారు. భక్తులు విరి విగా పాల్గోని స్వామివారి కృపకు పాత్రులై అష్టై శ్వర్యములు, భోగ భాగ్యములు కావాలన్నారు.

## ఇది ప్రజల ప్రభుత్వం.. ప్రజల మంచి కోరే ప్రభుత్వం..

**-యువగళం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి**

**పులివెందుల రురల్ మేజర్ న్యూస్:** ఇది ప్రజల ప్రభుత్వం..ప్రజల మంచి కోరే ప్రభుత్వం..పాలనను ప్రజల ముంగిటికి తీసుకువచ్చిన మంచి ప్రభుత్వం.. ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి చెప్పుకుని, పరిష్కరించుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ %-% ప్రజావేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్-ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. రాష్ట్రం నలుమూల నుంచి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నాను, వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఆర్జీలను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించాలని ఫోన్‌లోనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాను, ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా..కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. సరిగ్గా ఇదే రోజున రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది. ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా...జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించారు. యువగళం పాదయాత్రకు 2 సంవత్సరాలు అయిన సందర్భంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువగళం వార్షికోత్సవ వేడుకల్లో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరలోకం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రికార్డు సృష్టించిన యువగళం



**-త్వరలో ఉచిత బస్సు ప్రయాణం -గోదావరి నీళ్లు రాయలసీమకు తీసుకొని వస్తాం**

**-రాజ్యాంగం హక్కులను కాలరాస్తున్న జగన్ -రాజకీయ చిత్ర పటాన్ని మార్చేసిన లోకేష్**

**-యువగళం పాదయాత్ర మొదలై నేటికీ రెండేళ్లు -సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తాం**

**-పరిశ్రమల హబ్ గా ఆంధ్ర ప్రదేశ్ -రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** భారతదేశ చరిత్రలో నారా లోకేష్ యువగళం రికార్డు సృష్టించిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండపల్లి భవన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చిన యువ నేతగా నారా లోకేష్ గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. భారతదేశ చరిత్రలో ఏ నాయకుడు చేయని సాహసం నారా లోకేష్ చేశారన్నారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజక వర్గాలు, 232 మండలాలు మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ మేర యువగళం పాదయాత్ర సాగిందన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల కష్టాలు వింటూ, వారి కన్నీళ్లు తుడుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. పాదయాత్రలో చెప్పిన విధంగానే నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని ఆయన గుర్తు చేశారు. కడప, పల్నాడు జిల్లాల్లో వందలాది సంఘటనలు జరిగాయని ఈ సంఘటనలో చాలామంది టీడీపీ కార్యకర్తలు ఆశువులు భాషారని తెలిపారు. కోటి సభ్యత్వాలు దాటిన పార్టీ టిడిపి పార్టీ అని ఆయన తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మళ్లీ టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. గతంలో ఎవరూ చేయని విధంగా ప్రతినెల 1వ తేదీనే ఉద్యోగస్తుల లాగా అవ్వ, తాతలకు పెన్షన్లు, వారి ఇంటి ముంగిటికే వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు మిగతా 2లో

## టిడిపి బ్యానర్లు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ఎపీ ఐటీ శాఖ మంత్రి,సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకొని తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలపైన అక్రమ కేసులు పెట్టిన ఇక్కడ టీడీపీ ఇన్చార్జి అని చెప్పుకుంటున్న జయచంద్ర రెడ్డిపైన బి.కొత్తకోట మండలం పోలీస్ స్టేషనులో సోమవారం నియోజకవర్గంలోని ఆరు మండల టీడీపీ అధ్యక్షులు,క్లస్టర్స్ యూనిట్ ఇన్చార్జిలు నాయకులు ఫిర్యాదు చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో యువ నాయకుడు లోకేష్ మిగతా 2లో



## యువగళం ఒక ప్రభంజనం

**- తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**-యువగళం పాదయాత్రే పార్టీ గెలుపుకు నాంది**

**-టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** యువగలం ఒక ప్రభంజనం అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం యువగళం పాదయాత్ర ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ కేక్ ఏర్పాటు జరిగింది. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ గారి చారిత్రాత్మక యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందని,226 రోజుల్లో 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసిందని, యాత్రలో భాగంగా 70 బహిరంగ మిగతా 2లో



## ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

**-ఫిబ్రవరిలో శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు**

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గం పుల్లంపేట మండలం ఎస్‌బివి డి జూనియర్ కళాశాలలో ఏఐవైఎఫ్ కోడూరు నియోజవర్గ కార్యదర్శి శెట్టిపల్లి పెంచలయ్య ఆధ్వర్యంలో గోడ పత్రాలు విడుదల చేయడం జరిగింది. కార్యక్రమానికి ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6 నుండి 9 వరకు జరుగుతున్నాయని ఫిబ్రవరి 6న యువత నిరుద్యోగులతో భారీ బహిరంగ సభకు యువత తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలు కావస్తున్న ఖాళీ ఉద్యోగాల గురించి ఇప్పటివరకు ఒక్క ప్రకటన కూడా చేయలేదన్నారు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఉంటుందని చెప్పి ఇప్పటివరకు ఏఏ శాఖలలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న విషయం ప్రకటించకుండా జాబ్ క్యాలెండర్ ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తుందన్నారు తొలి సంతకం ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి డీఎస్సీపై పెట్టినప్పటికీ ఇంకా మిగతా 2లో



## ఐజు విశ్వవిద్యాలయ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన మిట్స్ విద్యార్థులు

**- జపాన్ ప్రొఫెసర్ టాట్సుకి కవాగుచికి ఘనసన్మానం**



**కురబలకోట, మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాలలో బి.టెక్ చివరి సంవత్సరము చదువుతున్న 7 మంది విద్యార్థుల బృందం జపాన్‌లోని ఐజు విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఇంటర్న్షిప్ ప్రోగ్రాంలకు ఎంపికయి ఇంటర్న్‌షిప్‌కు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.స్ట్రాటజీ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్,సెంటర్ ఫర్ ప్లానింగ్ అండ్ ప్రమోషన్,డైరెక్టర్ మరియు సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ టాట్సుకి కవాగుచి మార్గదర్శకత్వంలో ప్రొఫెసర్ ఉదయకిరణ్ రాగే ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఇంటర్న్‌షిప్ చేస్తునట్లు ఆయన అన్నారు.ఇందులో పల్లవి కొండూరు,మానస నెల్లూరి,ఆయేషా పెనుగొండ,సాయి గణేశ్వరి నల్లపూసల,బిందుశ్రీ గోపాలప్ప,ఇందు ఈశ్వర్,శివాని నాయుని మరియు జస్వంత్ ముత్తినీడిలు ఈ ఇంటర్న్రర్షిప్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. .ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.జపాన్ వెళ్లిన ఈ విద్యార్థులను మరియు యూ.విజయలక్ష్మిని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణంలోని పిడిఆర్ కళ్యాణ మండపంలో రాయచోటి పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లు ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో చాలామంది ఎలక్ట్రిషన్ పనిచేస్తూ జీవిస్తున్నారని వారందరికీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఏఎల్ రాష్ట్ర కమిటీకి ఎన్నికైన న్యాయవాదులు





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య- కడప ఉమ్మడి జిల్లాల కమిటీ నుండి న్యాయవాదులు ఈశ్వర్ ఆనంద్ కుమార్, రెడ్డయ్య లు రాష్ట్ర కమిటీకి ఎన్నికైనట్లు ఐఏఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐ ఏ ఎల్ కు ఉత్తమ సేవలను అందించినందుకు ఐఏఎల్ రాష్ట్ర కమిటీ గుర్తించి జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 25న విజయవాడలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో న్యాయవాది ఈశ్వర్ తో పాటు రాయచోటి ఆనంద్ కుమార్, రెడ్డయ్య లను రాష్ట్ర కమిటీ కార్యవర్గంలోనికి ఏకగ్రీవంగా తీసుకున్నామని ఐ.ఏ.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్రమణ్యం విలేకరులకు తెలియజేశారు. రాష్ట్ర కమిటీ కార్యవర్గానికి ఎన్నికైన ఈశ్వర్, ఆనంద్ కుమార్,రెడ్డయ్య మాట్లాడుతూ ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీ కార్యవర్గంలోనికి తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ అన్నమయ్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**రాజంపేట మేజర్ న్యూస్:** శ్రీ అన్నమయ్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ యూనియన్ వారి ఆధ్వర్యంలో నేషనల్ ఎలక్ట్రిషన్ డే 6 వార్షికోత్సవం సు సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా వందన కార్యక్రమం మరియు పేషెంట్లకు పండ్లు బ్రెడ్ మరియు పేద ప్రజలకు అన్నదానం చేయడం జరిగింది రాజంపేట లోని ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ యూనియన్ లో కలిసిమెలిసి ఉంటే ఇటువంటి సేవ కార్యక్రమం మరి ఎన్నో చేయవచ్చు అని యూనియన్ కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తరుణ్ కుమార్ మరియు రాజంపేట ప్రెసిడెంట్ వర్మ మరియు వైస్ ప్రెసిడెంట్ మహంకాళి మరియు సెక్రెటరీ సంజీవ నాయుడు మరియు ట్రెజరర్ సురేష్ జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి ఆర్గనైజర్ నాగేశ్వర్ రెడ్డి మిగిలిన ఎలక్ట్రిషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.




## ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**కార్యరూపం దాల్చలేదన్నారు . తక్షణమే ఖాళీ ఉద్యోగాల కోసం జాబ్ కేలండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్గా చేసి అన్ని ప్రాంతాల వారికి అమరావతిలో ఉద్యోగాలు సమాన అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధి కోసం స్వయం ఉపాధి కోసం యువతకు కల్పించిన హక్కులు కోసం ఏఐవైఎఫ్ పోరాటం చేస్తుందని వారు తెలిపారు అదేవిధంగా ఫిబ్రవరి 6 నుండి 9 వరకు శ్రీకాకుళం నగరంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఫిబ్రవరి 6న జరిగే యువత నిరుద్యోగులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నరసయ్య, బాబు, మురళి, శివ, చంద్ర, అరుణ్, వినయ్, ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం ఒక ప్రభంజనం



**(మొదటి పేజీ తరువాయి)**సభలు,155 ముఖాముఖి సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రజలు మరియు కార్యకర్తల సమస్యలను నేరుగా విన్నారని ఈ సందర్భం గా జగన్ మోహన్ రాజు గారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్ , ముస్లిం మైనారిటీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్, సిద్ధవటం మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, పట్టణ యువ నాయకులు తేజాల ఆనంద్, తెలుగు యువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ టిడిపి మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, రాజు, బండారు రెడ్డి శేఖర్ గౌడ్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, తులసి నాగేంద్ర,ఎన్టీఆర్ కేశవ, పాల్గొన్నారు.

## టిడిపి బ్యానర్లు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**జన్మదిన సందర్భంగా ఆరు మండలాల్లో తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లు ఆ రోజు అర్ధరాత్రి కొంత మంది దుండగులు కారు వేసుకుని వచ్చి అన్ని మండలాలులో ఫ్లెక్సీలు అన్ని ధ్వంసం చేశారు.దీనికి సంబంధించిన సీసీ ఫుటేజీ కూడా ఉందని,అదే రోజు ఇక్కడి టీడీపీ ఇన్చార్జి అని చెప్పుకుంటున్న జయచంద్ర రెడ్డి అనుచరులు (వైసీపీ నుండి వచ్చిన వారు) లోకేష్ జన్మదిన వేడుకలు చేయకూడదని కేక్ కింద పడేసి తొక్కేయడం కూడా జరిగింది.దీనికి సంబంధించిన వీడియో కూడా ఉంది.అయినా ఇక్కడ జయచంద్ర రెడ్డి టీడీపీ కార్యకర్తలుపైన అక్రమ కేసులు పెట్టారు.ఎవరయితే ఫ్లెక్సీలు వేయించారో ఆ టీడీపీ కార్యకర్తలపైన అక్రమకేసులు బనాయించారు. నియోజకవర్గంలో జయచంద్ర రెడ్డి ఆరు మండలకి సంబంధించిన టీడీపీ కార్యకర్తలపైన పెట్టిన అక్రమ కేసులు సంబంధించి దానిపై నియోజకవర్గంలో ఆరు మండలాలు అధ్యక్షులు, క్లస్టర్స్,యూనిట్ ఇన్చార్జిలు బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టరుని కలసి ఎవరయితే చేశారో వారి సీసీ ఫుటేజ్ మరియు ఫోటోస్‌వారి కారు డీటైల్స్ అన్నిస్టేషనులో అందించారు.అలాగే ఇలాంటి అరాచకాలకి పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకోలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట మండలం అధ్యక్షుడు నారాయణస్వామి రెడ్డి, పెద్ద మండ్యం మండలం అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ, మొలకలచెరువు మండలం అధ్యక్షుడు పాలగిరి సిద్దా,పీటీఎం మండలం అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి,బి కొత్తకోట టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ,నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కుడుము శ్రీనివాసులు,క్లస్టర్ కనకంటి ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ సుకుమార్,తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,సర్పంచ్ నటరాజ్ నాయక్, బి.కొత్తకోట టౌన్ తెలుగు యువత అధ్యక్షుడు రాజా,మాజీ సర్పంచ్ రఘునాథ్ యాదవ్,ములకల చెరువు మండలం ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పురుషోత్తం బాబు,తంబలపల్లి మండల రైతు అధ్యక్షుడు వెంకట రెడ్డి,తంబళ్లపల్లె మండలం తెలుగు యువత అధ్యక్షు గంగరాజు,బి కొత్తకోట మండలం బీసీ అధ్యక్షుడు కుడుము రంజిత్,ప్రకాష్ కురవ,జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు చెన్నకేశవులు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమక శ్రీనివాసులు, నియోజకవర్గంఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్,వీర ఓబులేసు, సురేంద్ర,గ్రామ అధ్యక్షుడు బేరంగి ఆనంద్,నరసింహులు, మహాదేవ యాదవ్,పద్మనాభం,ఆదినారాయణ,రమణ,నాగ మల్లప్ప, కక్కల సుదర్శన్, అక్బర్ భాష,గంగాధర్,ప్రసాద్,మరియు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రికార్డు సృష్టించిన యువగలం

**(మొదటి పేజీ తరువాయి)**ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వడం జరుగుతుంద న్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు ఇతర రాష్ట్రాల నుంచి పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి క్యూ కడుతున్నార న్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ను పరిశ్రమలహబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుంద న్నారు. గతంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తూచా తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు గత అరాచక పాలనకు స్వస్తి పలికి నేడు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఈ ఐదు సంవత్స రాలు పూర్తయిన తర్వాత తిరిగి మళ్ళీ టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని కోరే మంచి ప్రభుత్వానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా లేక బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. గతంలో విజయవాడకు వచ్చిన వరదల్లో ఒక్క నిమిషం అయినా నీళ్లలో తిరిగి ప్రజల కష్టాలు తెలుసు కున్నారా అని ప్రశ్నించారు. జగన్ లాగా 104, మున్సిపాలిటీ వ్యాన్లు బందర్ రోడ్ లో అట్టహాసంగా ప్రారంభించి ప్రస్తుతం అవి ఎక్కడ ఉన్నాయో వారికే తెలియాలి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఎన్ని గంటలు పరిపాలన చేస్తున్నారు ప్రజలకు బాగా తెలుసు అన్నారు. గోదావరి నీళ్లను రాయలసీమకు తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగ హక్కులను జగన్మోహన్ రెడ్డి కాల రాస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకులు అవాకులు చవాకులు అల్లడం మానుకోవాలని ఆయన హితవుపలికారు. సమావేశంలో పలువురి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల పేరిట ఐ.సి.ఐ.సి ఫౌండేషన్ మోసం...

**-బ్యాటరీ స్ప్రేయర్‌లు పంపిణీలో అవకతవకలు...**

**-అంతా మా ఇష్టం అంటున్న ఫౌండేషన్ నిర్వాహకులు...**

**కురబలకోట, మేజర్ న్యూస్:** కురబలకోట మండలం లో ఐ.సి.ఐ.సి ఫౌండేషన్ గత కొంత కాలంగా నిర్వహిస్తున్నారు.ఈ ఫౌండేషన్ లో రైతులు,డ్వాక్రా మహిళల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఫౌండేషన్ రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ పనిముట్లు,బ్యాటరీ స్ప్రేయర్ లు ,సోలార్,పశువుల నీటి తొట్టెలు ,వ్యవసాయ పొలాల్లో పారం పాండ్‌లు వంటివి చేపట్టాలి.కానీ ఫౌండేషన్ వారు రైతులపేరిట బ్యాటరీ స్ప్రేయర్ లు ,వీడర్లు, సోలార్‌లు పంపిణీలో నిజమైన రైతులకు పంపిణీ చేయకుండా వారికి ఇష్టం వచ్చిన వారికి పంపిణీ చేశారని రైతులు ముదివేడు పోలీసులకు పిర్యాదు చేసినట్లు సమాచారం.మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కు కూడా సమాచారం ఇవ్వకుండా ఫౌండేషన్ నిర్వాహకులు రైతుల వ్యవసాయ పరికరాలు పంపిణీ చేయడం విడ్డురంగా ఉందని రైతులు అంటున్నారు.మండ్యంవారిపల్లెలో దొంగచాటున పంపిణీ చేస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. వీరిపై చర్యలు తీసుకొని రైతులకు మేలుచేయాలని రైతులు కోరుతున్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న మంత్రి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని అభీ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెళ్లి వారు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని గజమాలతో ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయపద్ధంగా వివాహం చేసుకున్న షేక్ షాబుద్దీన్, సిమ్రాన్ నూతన వధూవరులు సుఖ సంతోషాలతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తే కూటమి ప్రభుత్వానికి చిక్కులు తప్పవు




మహాధర్నాలో వివిధ పార్టీల నాయకులు హెచ్చరిక

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని,కూటమి ప్రభుత్వంపై ప్రజాతిరుగుబాటు తప్పదని బీఎస్పీ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన మహాధర్నాలో పలు పార్టీల నాయకులు హెచ్చరించారు.బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాధర్నాకు వైకాపా నియోజకవర్గం ఇంఛార్జి ఎస్. నిస్సార్అహ్మద్,మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి,మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఎ.కరీ ముల్లా,మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్,సిపిఐ నాయకులు మురళి,కృష్ణప్ప, తిరుమల, దేవా, వైకాపా కౌన్సిలర్లు సుగుణ ఆంజనేయులు,పాల్ చంద్రశేఖర్, నర్రీ బాబాయ్,కో-ఆప్షన్‌సభ్యురాలుశారదారెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలకు తలమానికమైన మదనపల్లి సర్వజన బోధనాసపత్రిని ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం పన్నాగం పన్నుతోం దన్నారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాత్రం ఆస్పత్రి ప్రైవేటు పరం కాదని చెబుతు న్నప్పటికీ వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ మెదపక పోవడం దేనికి సంకేతమన్నారు.విద్యా,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని స్తున్నట్లు చెబుతున్న కూటమి పెద్దలు, ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించడంవిడ్డూరంగాఉందన్నారు.గతవైసిపి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే అందులోమదనపల్లి ఒకటని,కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ కళాశాల అంశాన్ని పక్కన పెట్టేసిందన్నారు.ఇప్పటికైనాస్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా, కూటమి నాయకులు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి,మెడికల్‌కళాశాల విషయంలో మౌనం వీడి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిని కాపాడాలని,వైద్యకళాశాలనుపూర్తిచేసేందుకు కృషి చేయాలన్నారు.లేనియెడలఅన్నిపార్టీలతో కలిసి పోరా టాలనుమరింతఉధృతంచేస్తామనివారు హెచ్చరించారు.

# అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను కలిసిన రాజంపేట డివిజన్‌లోని దివ్యాంగులు



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట డివిజన్ పరిధిలోని దివ్యాంగులు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు, అంశాల గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ప్రతినెల మూడో శుక్రవారంవికలాంగుల సంక్షేమం కోసం వికలాంగుల సమస్యల పరిష్కారాల నిమిత్తం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారని అదేవిధంగా మన జిల్లాలో కూడా ప్రతి నెల ఏదో ఒక రోజు దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కొంత సమయం కేటాయించాలని కోరడం జరిగింది అన్నారు. అదేవిధంగా రాజంపేట డివిజన్ పరిధిలో ఉన్న నిరుద్యోగ వికలాంగుల సంక్షేమం కోసం రాజంపేటలో ఒక సాంకేతిక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ వికలాంగుల ఉపాధి అవకాశాల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే వివిధ రకాల సబ్సిడీ రుణాలు అందించాలని, జిల్లా పరిశ్రమలు శాఖ ఉపాధి కల్పన శాఖ సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల శాఖ సంచాలకులు సమన్వయంతో ఉపాధి అవకాశాలు కల్పించాలనికోరడంజరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలోరాజంపేట డివిజన్ పరిధిలో ఉన్న నిరుద్యోగ వికలాంగులు బాలాజీ , కృష్ణయ్య, సునీల్ కుమార్, మనోహర్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మ భూషణ్ పురస్కారానికి బాలకృష్ణ ఎంపిక కావడం చాలా సంతోషం

సిద్ధవటం మండల తెలుగు తమ్ముళ్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయమని సిద్ధవటం మండల తెలుగు తమ్ముళ్లు తెలిపారు సోమవారం విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నట వారసుడిగా సినీరంగంలోకి వచ్చిన బాలకృష్ణ 30 ఏళ్లగా సినీ రంగానికి విశేష సేవలు అందించారన్నారు, 1960 సంవత్సరం జూన్ నెల 10వ తేదీన జన్మించిన బాలకృష్ణ ఎన్టీఆర్, బసవతారకం, దంపతుల ఆరవ కుమారుడు అయిన నందమూరి బాలకృష్ణ నటుడిగా రాజకీయ నాయకుడుగా సేవలందించిన బాలకృష్ణ మరోపక్క బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్గా ఎన్నో సేవలు అందిస్తున్నారని తెలిపారు ఇప్పటివరకు బాలకృష్ణ 109 చిత్రాలలో నటించారని తెలిపారు 14 ఏళ్ల వయసులోనే తండ్రి ఎన్టీఆర్ తో కలిసి నటించారు సాహసమే జీవిత చిత్రంలో హీరోగా బాలకృష్ణ పరిచయమయ్యారు చారిత్రక, జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో అందరినీ అలరించారు హిందూపురం బాలకృష్ణ గారు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు బసవతారకం ఆస్పత్రి ద్వారా కూడా ఎంతోమంది క్యాన్సర్ రోగులకు చికిత్స అందించడం జరుగుతుంది ఆయనకు పద్మభూషణ్ కు ఎంపిక చేయడం చాలా హర్షనీయమని సిద్ధవటం మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్, దశరథ రామానాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, జోహార్ భాష, ఎంపీటీసీ ప్రతినిధి టక్కోలు సిరిగిరెడ్డి శంకర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, వారు తెలిపారు

# పీలేరు పట్టణంలో ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ చమకూరి శ్రీధర్‌ని కోరిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టిఎల్ వెంకటేష్



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టిఎల్ వెంకటేష్ జిల్లా కలెక్టర్ చమకూరి శ్రీధర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు యల్ బి యస్ రోడ్డు మిట్టపైన నుండి క్రాస్ రోడ్డు, చిత్తూరు రోడ్డు వరకు దుమ్ము ధూళితో అస్తవ్యస్తంగా తయారయింది. దీనికి తోడు వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుండడంతో రోడ్డు వెంట ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనాలు మరమ్మత్తులకు గురవుతున్నాయని వాహనదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో తేలిన రహదారితో ప్రజలు నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము లేపుతూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులకు, బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీలేరు రోడ్లు అధ్వానంగా ఉండటంతో వాహనాలు వెళుతున్నప్పుడు రాళ్లు వచ్చి పక్కన ఉన్న షాపుల మీద పడుతున్నాయని షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ధూళి కూడా షాపులలోకి ఇళ్లలోకి చేరుతుండడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. శ్వాస కోస వ్యాధులకు గురవుతు న్నారు.అంతేకాక ఈ రోడ్డుపై ఎదురెదురుగావాహనాలు వచ్చినప్పుడు ఇబ్బందులు తప్పడం లేదు. దుమ్ము, ధూళితో ప్రజలు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పీలేరు ప్రజల ఆరోగ్యం దెబ్బతిని దుమ్ము ధూళితో వచ్చే రోగాలు శ్వాస కోశ , ఆస్మా రోగాల బారిన పడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి అక్కడ ఉంది వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించి వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరడం జరిగింది ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసులు, నరసింహులు, జంగన్న తదితరులు పాల్గొన్నారు.

# హద్దు రాళ్ళ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

బీజేపీ నాయకుల డిమాండ్



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం పెరియవరము గ్రామంలో సర్వేనెంబర్ 426లో ఉన్న స్మశాన భూమికి ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన హద్దు రాళ్లను ధ్వంసం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పులపుత్తూరు రామ సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసులు, అప్పయ్య రాజుపేట గ్రామస్తులు శివరామరాజు, రామచంద్ర రాజు, కృష్ణంరాజు, మరియు గణపతిరాజు పుల్లంపేట ఎస్ఐకి మరియు ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హద్దులను చెరిపేయడం బాధాకరమని,కబ్జాదారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# మందా కృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంమాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ డాక్టర్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి మా నాయకుడిని మమ్మల్ని గుర్తించినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నాం 30 సంవత్సరాల పోరాట యోధుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదికి అవార్డు దక్కడం చాలా సంతోషమైన విషయం చిట్వేల్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మంద నాగేశ్వర్ సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మంద విశ్వనాథం ఆనందంవ్యక్తంపరిచారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దూరి చిన్నయ్య చింతల చిలక నారాయణ శివ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రశంసా పత్రాలను అందుకున్న కేవీకే సిబ్బంది



**కలికిరి మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యాలయం రాయచోటిలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో భాగంగా వివిధ విభాగాలలో సేవలుఅందజేసినకెవికె సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి నందు సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ కె.మంజుల,ఉద్యానశాస్త్రవేత్తడాక్టర్‌శ్రీనివాసులు , ఆఫీస్ సూపరెండేట్‌లక్ష్మీ రుక్మిణి, ఏ డబ్ల్యు ఎం గా పనిచేస్తున్న జి. వెంకటరమణ లు అన్నమయ్య జిల్లా రైతులకు అందజేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జిల్లాకలెక్టర్ శ్రీదర్ చమకూరి నుంచి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ అవార్డు గ్రహీతలుమాట్లాడుతూతాము అందజేసిన సేవలు, సలహాలు, ప్రణాళికలు రైతులకుఉపయోగపడుతున్నందుకుహర్షంవ్యక్తం చేస్తూ, ఐసిఏఆర్ ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com

మంగళవారం
28 జనవరి 2025

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య జిల్లాలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకుండా అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు.

# నాడు హైదరాబాద్...నేడు అమరావతి




- దావోస్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్ర ప్రదేశ్
- అంధకారంలో ఉన్న పారిశ్రామిక రంగానికి వెలుగులు
- భవిష్యత్తులో హైదరాబాద్‌ను తలదన్నేలా పెట్టుబడులు
- ముఖ్యమంత్రి దావోస్ పర్యటన సూపర్ సక్సెస్
- టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నాడు పెట్టుబడులతో హైదరాబాద్ ను ఏ విధంగా అయితే అభివృద్ధి చేశారో, నేడు అమరావతి ని కూడా అదే విధంగా పెట్టుబడులతో పారిశ్రామిక రంగంగా అభివృద్ధి పలాలు అందించి హైదరాబాదును తలతన్నేలా అమరావతి నవ రాజధాని నిర్మాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నిలపబోతున్నారని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతమైన సందర్భంగా ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, జగన్ రెడ్డి హయాంలో అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగం కు వెలుగులు నింపేందుకు తండ్రి కొడుకులు తీవ్రంగా కష్టపడుతున్నారని, ఒకప్పుడు ఐటీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశారో నేడు అమరావతిలో కూడా అలాంటి పెట్టుబడులే ఆకర్షిస్తున్నామని, 20 లక్షల ఉద్యోగాల కలపని లక్ష్యంగా మైనస్ 6 డిగ్రీల ఉష్ణోగ్రతను లెక్కచేయ కుండా ముఖ్యమంత్రి చేస్తున్న కృషి నీ ఈ ఒక్కరు అభినందించాలని, భవిష్యత్తును ముందుగానే ఆలోచించి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు ఫలించబోతున్నాయని, తావాసులో పర్యటించిన నాలుగు రోజుల్లో చంద్రబాబు, లోకేష్ కలిసినంతమంది పారిశ్రామిక వేత్తలను జగన్ రెడ్డి జీవితంలో కలిసి ఉండరని, కమిషన్ల కోసం కాకుండా యువత భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి కష్టపడుతున్నారని, జగన్ రెడ్డికి కమిషన్లు, కేసులు తప్ప పారిశ్రామిక అభివృద్ధి తెలియదని, అందుకే చంద్రబాబు పర్యటనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటికే అనేక దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, ఐదు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని, వాటి కార్యకలాపాలు కూడా మొదలయ్యాయని, దాదాపు 40 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లా లో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి, వనరులను ఆసరాగా చేసుకుని అనేక విప్లవాత్మక పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు చేయూతను అందిస్తుందని ఆయన తెలియజేశారు. ఎప్పుడు కొంతమంది పనిచేసే వారిపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారని అలాంటి వారిలో వైసీపీ బ్యాచ్ ముందుంటుందని, ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పిన తీరు మారలేదని, ఎవరు ఎన్ని చెప్పినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతుందని చమర్తి జగన్మోహన్రాజు తెలియజేశారు.

# గ్రామాలలో నిరక్షరాస్యత లేకుండా చేద్దాం



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాలలో నిరక్షరాస్యత లేకుండా చేద్దామని ఎంపీడీవో జాషువా ఏపిఎం దేవయాని లు పేర్కొన్నారు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉల్లాస్ ప్రోగ్రాం కింద ఎంపికైన 32 మంది డ్వాక్రా సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ 32 మంది తమ పరిధిలోని నిరక్షరాశులను పదిమందిని కి వారికి వీలున్న సమయంలో విద్యను నేర్పించాలన్నారు చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యతలు ఆర్థిక స్వావలమనపొదుపు చట్టాల పై అవగాహన తదితర విషయాల్లో నేర్పించాలన్నారుకార్యక్రమంలో వెలుగు సీసీలు అనిమేటర్లు డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు

# ఎలక్ట్రీషియన్ల అభివృద్ధికి సహాయాన్ని అందిస్తాం

### - ముక్కా సాయి వికాస్ రెడ్డి




**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక ఎలక్ట్రిషియన్ అభివృద్ధికి పాటు పడతామని రైల్వే కోడూరు ఇంచార్జీ, కుడా చైర్మన్ ముక్కా రూపా నందరెడ్డి తనయుడు,టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాసిరెడ్డి అన్నారు. సోమవారం ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో ఎలక్ట్రిసిన్ డే 6 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఎలక్ట్రిషన్ లకు ఒక గది నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని అన్నారు. 250 ఎలక్ట్రిషన్ల కుటుంబాలకు ప్రమాదవశాత్తు ఏమైనా వాటిల్లితే ఇన్సూరెన్స్ చెల్లిస్తామని అన్నారు. అదేవిధంగా వారికి అవసరమన్న సందర్భంలో అన్ని విధాల అందుబాటులో ఉండి సేవలను కొనసాగిస్తామని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి అందరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిషన్లకు పూర్తిస్థాయిలో సంఘీభావం తెలిపి వారి సేవలను కొనసాగిస్తామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హవెల్స్ వెంకటరామరాజు, పోతురాజు నవీన్, కొప్పరపు అరవింద్, కొరముట్ల నరసింహులు, మోహన్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు. అనంతరం టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం గవర్నర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తౌహద్ భాషా, సదీర వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రికి పెళ్లి వారు గజమాలతో ఘన స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా వివాహం చేసుకొని ఒకటైన నూతన జంట నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో వశిష్ట హైస్కూల్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

### - ప్రశంసించిన ప్రిన్సిపాల్,స్కూల్ సిబ్బంది



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అంగళ్లులోని విశ్వం పాఠశాల నందు రిపబ్లిక్ డేను పురస్కరించుకొని 24,25 తేదీలలో ఇంటర్ స్కూల్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో మదనపల్లెకుచెందిన వశిష్ట స్కూల్ సీ.బీ.ఎ.స్.ఈ బాలబాలికల జట్లు పాల్గొనగా బాస్కెట్‌బాల్‌నందుపలువిభాగాలలోబాలురు,బాలికలు విజేతలుకాగా, ఖోఖో నందుబాలురువిజేతలయ్యారు.అదేవిధంగా వాలీబాల్ నందు బాలురు రెండవ స్థానంలో విజేతలుగా నిలిచారు.వీరిని వశిష్ట పాఠశాల చైర్మెన్ డాక్టర్ పి.వి.ఆర్.గుప్తా,మేనేజింగ్ ట్రస్టీ పి.యశ్వంత్, ప్రిన్సిపాల్ ఎన్.సంధ్యరాణి,వ్యాయామఉపాధ్యాయులుగురుప్రసాద్, గాయత్రి, ఉపాధ్యాయబృందంక్రీడాకారులనుఅభినందించారు.ఇలాగే పలు క్రీడల యందువిద్యార్థినీ,విద్యార్థులురాణించిఅభివృద్ధిలోనికిరావాలని ఆకాంక్షించారు.

# ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి సత్కారం



**పీలేరు మేజర్‌న్యూస్ :** మండల విద్యాశాఖాదికారి లోకేశ్వర రెడ్డికి గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి అవార్డు గౌరవ అన్నమయ్య జిల్లా కలెక్టరు వారి ద్వారా అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని గౌరవ మండల విద్యాశాఖ అధికారిణి శ్రీమతిబి.పద్మావతి,సిఆర్‌పిలుజె.మురళీధర్,యస్. నాగరాజ, యమ్. అశోక్,పి. మాధవి, రామ్ యమ్ ఐ యస్ శ్రీమతి శిరీష,డి టి ఈఓ శ్రీమతి తాజూన్ , మెసెంజర్ ఆర్.సత్యనారాయణ, ప్రత్యేక అవసరాల అధ్యాపకులు వై.సుబ్రమణ్యం, శ్రీమతి డి. ధరనిజ మరియు విశ్రాంత ఉపాధ్యాయులుశ్రీఆదాంసాహెబ్‌లకు మండల విద్యాశాఖ కార్యాలయంలో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తనమీద మరింత బాధ్యతను పెంచిందని అందుకు తగినట్లుగా మరింత కృషి చేస్తానని ,తనమీద అభిమానం చూపి సన్మానించి నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. చాపాడు మండలం చిన్నగురువలూరు గ్రామానికి చెందిన ఎం. అనిత వితంతు పెన్షన్ మంజూరు చేయసలని అభ్యర్తించారు. కడప పాలెంపల్లి గ్రామానికి చెందిన డి. లక్ష్మీ తనకు ప్రభుత్వం వారిచే ఇంటి స్థలం ఇప్పించవలసిందిగా అభ్యర్తించారు. ఒంటిమిట్ట మండలం మాధవరం కు చెందిన కైప శ్రీధర్ తాము బ్రాహ్మణ కులమునకు చెందిన వారమని కర్మకాండములు జరుపుకొనుటకు 2 సెంట్ల స్థలం ఇవ్వవలసిందిగా



కోరారు. బద్వేలు మండల కేంద్రానికి చెందిన పి. చిన్న మౌలాలి బాషా అట్లూరు మండలంలో వారుకోట గ్రామంలో మిస్ అయిన మా ఇండ్లను ఇంజినీరింగ్ అధికారులు తనిఖీ చేసి రిపోర్ట్ ప్రకారం భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వవలసిందిగా అభ్యర్తించారు. అట్లూరు మండలం వరికుంటకు చెందిన బి. వెంకట రమణ తమ వ్యవసాయ భూములు సోమశీల ముంపుకు గురైనవని ప్రభుత్వం నుండి ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి ఉత్సవం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : సాహితీ సమరాంగణ చక్రవర్తి తెలుగు భాషా ఉద్ధారకుడు శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి ఉత్సవం బ్రహ్మంగారిమఠంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ అన్నదాన సంఘ నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్నదాన సంఘం అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బొల్లు రామ్మోహన్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన శ్రీకృష్ణదేవరాయల సేవలు మరువలేనివి అన్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ఎన్నో ఆలయాలను నిర్మించి ఆధ్యాత్మికతను చాటి చెప్పారని అలాగే చెరువులను తవ్వించి రైతులను ఆదుకున్న మహనీయుడని వారు కొనియాడారు. సమాజంలో అసమానతలు రూపుమాపే పరమత సహనాన్ని చూపిన మహానాయకుడు శ్రీకృష్ణదేవరాయల వారని పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తన పాలన కాలంలో ఎన్నో గొప్ప సంస్కరణలు చేసి దేశానికి ఎంతో గౌరవ ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ అన్న దాన సంఘం ఉపాధ్యక్షులు రమణయ్య, మల్లెపువ్వు సుబ్బరాయుడు రామయ్య, వెంకట సుబ్బయ్య సూర్య విలేకరి , అరవ రఘురామయ్య, పసుపులేటి వెంకటసుబ్బయ్య , ఆకుల శివ, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు రెండేళ్లు

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

కమలాపురం, మేజర్‌న్యూస్: పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ స్వర్గదాయకమని ప్రపంచ దేశాల వ్యాపారవేత్తలు గుర్తించారని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గారి దావోస్ పర్యటన విజయవంతం అయింది. వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని పరిశ్రమ స్థాపనకు ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉందని వ్యాపార దిగ్గజాలు నమ్మడంతోనే పరిశ్రమలు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించాలన్నారు గతంలో జగన్‌రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం తండ్రికొడుకులు రేయింబవళ్ళు కష్టపడుతున్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగు వాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారనారు . నేడు మరో ఇన్నొవేషనుకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యాడు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్లో నాయకత్వం వహించారాని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు చంద్రబాబు లోకేష్ కంకణం కట్టుకున్నారు. ఐటీ మంత్రి లోకేష్ 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకులను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ పడిన శ్రమకు సత్ఫలితాలనిస్తున్నాయని ఆయన తెలిపారు. వెళ్ళిన ప్రతి చోట రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్‌కి పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని ఆహ్వానించారని తెలిపారు భేటీ అయిన ప్రతీ పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడతామిన సానుకూలంగా స్పందించారని తెలిపారు కానీ జగన్ రెడ్డిలా చేతకాని ప్రభుత్వంలా దావోస్ వెళ్ళకుండా ఇంట్లో కూర్చొ లేదన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందని తెలిపారు. దావోస్లో పర్యటించిన నాలుగు రోజుల్లో



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కలిపినంత మంది పారిశ్రామికవేత్తలను జగన్ రెడ్డి జీవితంలో కలిసి ఉండరని ఆయన తెలిపారు దావోస్‌లో చంద్రబాబు కానీ లోకేష్ బాబు కానీ కలిసిన పారిశ్రామికవేత్తల పేర్లు కూడా జగన్ రెడ్డికి, అతని ముఠాకు పలకడం రాదని ఎద్దేవ చేశారు. చంద్రబాబు విజనుకు మెచ్చి, అమలు చేస్తున్న పాలసీలకు ఆకర్షితులై అనేక దేశ విదేశీ కంపెనీలు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు నేడు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నారని తెలిపారు. ఐదేళ్లల్లో జగన్ రెడ్డి తీసుకురాలేనన్ని పెట్టుబడులు ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే మనం సాధించాంమని ఇది కూటమి విజయమన్నారు చంద్రబాబు పాలనలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు స్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గదామిగ నిలిచిందన్నారు. కమిషన్ల కోసం కక్కృత్తిపడి చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, స్టార్టప్ కంపెనీలను, లక్షల కోట్ల పెట్టుబడులను జగన్ రెడ్డి తరిమేశాడని. జే ట్యాక్స్‌తో పారిశ్రామికవేత్తలను బెంబేలెత్తించి పారిశ్రామికాభివృద్ధిని గాలికి వదిలేశాడని తెలిపారు. కేసుల నుంచి విముక్తి పొందేందుకు రాష్ట్రాన్ని తాకట్టుపెట్టేందుకు, విశాఖ ఉక్కును అమ్మేందుకు జగన్ రెడ్డి ప్రయత్నించాడని ఆయన అన్నారు. కానీ గాడితప్పిన అన్ని రంగాలను చంద్రబాబు తిరిగి గాడిలో పెట్టారనారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3 సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాల్లో కలిపి రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు ఒక్క జూమ్ కాల్తోనే ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్ దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, ఖాదర్ బాషా, రాఘవరెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి ,మస్తానయ్య, జంపాల నరసింహారెడ్డి, ప్రసాద్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, బొయిల శంకర్ రెడ్డి, పుత్త ఎల్లారెడ్డి, కొండాయపల్లి మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువగలం పాదయాత్ర వార్షికోత్సవ వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : యువగలం పాదయాత్ర మొదలుపెట్టి 2 సంవత్సర కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సోమవారం పులివెందులలోని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ఆయన సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది. ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా...జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించారు.యువగళం పాదయాత్రకు 2 సంవత్సరాలు అయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప హిందూత్వవాది శ్రీ కృష్ణదేవరాయలు

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్**



వేంపల్లి, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి సందర్భంగా వేంపల్లి భాజపా నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన చేసినసమావేశంలోభాజాపా జిల్లాప్రధానకార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా కన్నడిగుడు అయిన శ్రీ కృష్ణదేవరాయలు దేశ బాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు అని అన్నారు. ఆముక్త మాల్యాద గ్రందాన్ని రచించారాని చెప్పారు. ఐతే గత ప్రభుత్వం జీవో నెంబర్ 80తీసుకువచ్చి తెలుగు మధ్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసారని అన్నారు. రాయల కాలం లో రాయల సీమ రాతనాల సీమగా వెలుగొందిందని అన్నారు. భవితరాల వారికి మన దేశ సంస్కృతి సంప్రదాయాలు గుర్తుండేలా అనేక దేవాలయాలను నిర్మించిన గొప్ప హిందూత్వవాది శ్రీ కృష్ణదేవరాయలు అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, భాజపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, చరణ్ రంగారెడ్డి, ప్రసాద్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు యస్.యస్.సి స్టడీ మెటీరియల్ పంపిణీ



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పదవ తరగతి విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు కావడానికి ఎస్‌టియు ఏపీ అకాడమిక్ కమిటీ తయారు చేసిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి అంగడి నాగేంద్ర,జిల్లా ఉపాధ్యక్షులు కె, విజయ్ భాస్కర్ రెడ్డి జిల్లా అకడమిక్ కన్వినర్ విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.టెక్ రవి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరుడు మారెడ్డి మాధవరెడ్డి సౌజన్యంతో సింహాద్రిపురం మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలలోని 300 మంది విద్యార్థులకు సింహాద్రిపురం మండల విద్యాశాఖధికారులు 1,2 ఎం ఓబులేసు , బి ప్రభుదాస్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇందులో అన్ని సబ్జెక్టులకు సంబంధించి అకాడమిక్ స్టాండర్డ్ ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు మరియు కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందని, ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా కలదని పేర్కొన్నారు. వచ్చే ఎస్ఎస్సి ఫలితాల్లో 100% ఫలితాలు సాధించడానికి అందరూ కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎస్ టి యు నాయకులు అంగడి నాగేంద్ర, కె. విజయ భాస్కర్ రెడ్డి,కె విజయవర్ధన్ రెడ్డి, సి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా అంధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతిని పురస్కరించుకొని పులివెందులలోని శ్రీ వీరనారాయణ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల ఆశ్రమంలో పులివెందుల శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు పండ్లు పంపిణీ చేశారు. శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ చైర్మన్ అనిమేల రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. అంతకుముందు ఉదయం పూలంగల సర్కిల్లోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో కార్తీక్, ఓం ప్రకాష్, అంబకపల్లి బాబు, నక్క విజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయలకు జనసేన నాయకుల నివాళి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : దక్షిణ భారత సాహితీ సమరాంగణ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకుని పులివెందులకు చెందిన జనసేన నాయకులు ఆలూరు జగదీష్ బాబు నేతృత్వంలో స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆలూరు జగదీష్ బాబు మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తి పతాకాన్ని ఎగరవేసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలయని కొనియాడారు. ఆయన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు భాషకు, తెలుగు కవులకు విశేష పేరును తీసుకువచ్చేందుకు ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు. రైతుల కోసం ఎన్నో చెరువులు తవ్వించి ఆదుకున్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలోకిషోర్, ప్రణయ్, నరేంద్ర, వినయ్ ఈశ్వర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు

**జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్**



వేంపల్లి, మేజర్‌న్యూస్ : దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం వేంపల్లి పట్టణంలోని ఆయన కార్యాల యంలో శ్రీకృష్ణ దేవరాయల 554 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశాన్ని ఏక చక్రాధి పత్యంగా పాలించారని అన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు అని కొనియా డారు.అముక్త మాల్యది గ్రంథాన్ని రచించాడని చెప్పారు.బావి తరాల వారికి మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు గుర్తుండేలా అనేక దేవాలయాలను నిర్మించారని అన్నారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల జనసేన పార్టీ నాయకుడు నాగ మల్లికార్జున, కార్యకర్తలు మహబూబ్ బాషా, మహేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశిబిరంతో పశువులకు ఆరోగ్యం

**పశువైద్యాధికారి డాక్టర్ ఎం.శివజ్యోతి**




కమలాపురం, మేజర్‌న్యూస్ : పశువైద్య శిబిరాలతో పశువుల ఆరోగ్యం మెరుగు పడుతుందని పందిళ్ళ పల్లె పశువైద్యశాల డాక్టర్ మల్లికార్జున రెడ్డి పెద్ద చెప్పలి పశువైద్యశాల డాక్టర్ శివ జ్యోతి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తురకపల్లి దాదిరెడ్డిపల్లి గ్రామం, నిర్వహించిన పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది. ఈ కార్యక్రమం నందు లేగదూడల సంరక్షణ గురించి, శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగినది. ఈ శిబిరం నందు 64 సాధారణ చికిత్సలు, 18 గర్భ సంబంధ చికిత్సలు, 12 చూడి నిర్ధారణ పరీక్షలు, 34 లేగదూడలకు ఏలికపాముల మందులు, 268 జీవాలకు నట్టల నివారణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినవారు: మందులు త్రాపించడం జరిగినది. అదేవిధంగా తురకాపల్లి గ్రామం నందు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. తురకపల్లి నందు జరిగిన నిర్వహించిన పశు వైద్య శిబిరం నందు 10 పశువులకు సాధారణ చికిత్సలు, 2 గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 75 పశువులకు నట్టల నివారణ మందు, 1268 గొర్రెలు మరియు మేక లకు నట్టల నివారణ మందును అందించడం జరిగినదనారు ఈ కార్యక్రమంలో. సచివాలయ ఏ హెచ్ ఏలు రమేష్, సుబ్బలక్ష్మి ,శిరీష, జ్యోతి, దుర్గాప్రసాద్, కీర్తన, సుధాకర్, మౌనిక, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు కేంద్ర పురస్కారం పద్మశ్రీ రావడం పై హర్షం

**ఓబులాపురం శోభన్ కుమార్**



కలసపాడు, మేజర్ న్యూస్ : మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కమిటీ సభ్యులు. మూడు దశాబ్దాలకు పైగా మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ కోసం, అహొరాత్రులు శ్రమించి ఉద్యమం ద్వారా లక్ష్యాన్ని సాధించి, సామాజిక సేవల విభాగంలో పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన పెద్దలు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు హృదయ పూర్వక శుభాభినందనలు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే క్రమంలో వారి పోరాట పటిమ, రాజీపడని తత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం. దీంతోపాటుగా సామాజిక సేవలో, దివ్యాం గులకు సాధికారత కల్పించడంలో, గుండె జబ్బులున్న చిన్న పిల్లలకు ఉచిత వైద్యాన్ని అందించే విషయంలో కీలకంగా వ్యవహరించి ఎందరో చిన్న పిల్లల ప్రాణాలు కాపాడిన ఆయన సేవలకు సరైన గుర్తింపు లభించడం హర్షణీయం. నలభై ఏళ్ల ప్రజా జీవితం. ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత.ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగ కు గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు.ఇది అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టం.అని వారు అన్నారు.

# తులసి రెడ్డిని కలిసిన మదనపల్లి కాంగ్రెస్ నాయకులు



వేంపల్లి, మేజర్‌న్యూస్: మదన పల్లెకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి, ఆయన అనుచరులు సోమవారం వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మదన పల్లి నియోజక వర్గం లో, అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పురోగతికి తీసుకోవలసిన చర్యలపై చర్చిం చారు. వైకాపా పార్టీ రోజు రోజుకూ బలహీన పడుతోందనీ, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలకు భ్రమలు తొలగిపోయాయని, కాంగ్రెస్ బలపడేందుకు ఇది సరైన సమయమని తులసిరెడ్డి మదనపల్లి నాయకులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు పాల్గొన్నారు.

# .శ్రీపాదశ్రీ వల్లభ అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ పంపిణీ



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం నగర పంచాయతీ పరిధి లో బాలికల గురుకుల పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 77మంది విద్యార్థినులకు "శ్రీ పాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి" ఆధ్వర్యంలో ఉచిత ఎస్. ఎస్. సి. స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎస్ఐ ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. స్టడీ మెటీరియల్ ఎస్సై చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, రాబోవు పదవ తరగతి పరీక్షలను కష్టపడి చదివి,మంచి మార్కులు సంపాదించి మంచిపేరు తీసుకుని రావాలని సూచించారు.రాబోవు ఈ 40 రోజుల కాలము చాలా ముఖ్యమైనది అని, ప్రతి ఒక్క విద్యార్థిని కష్టపడుతూ , ఇష్టంగా చదవాలని ఎస్సై తెలిపారు. అలాగే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులసమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా తాము అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే, కష్టపడి చదవాలని , ఏ ఒక్కరూ కూడా ఈ పరీక్షా కాలంలో టెన్షన్ పడకుండా, చాలా సంతోషంగా పరీక్షలకు సిద్ధం అవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి అధ్యక్షుడు కొండల భరద్వాజ రెడ్డి,మీకోసం విష్ణు వర్ధన్, అభి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎన్.విజయ్ బాబు,పాఠశాల సిబ్బంది విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశుమందిరం పాఠశాల గౌరవ అధ్యక్షులుగా కొండపల్లి సుభాష్ కుమార్



బద్వేలు టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ సరస్వతీ శిశుమందిరం పాఠశాల గౌరవ అధ్యక్షులుగా కొండపల్లి సుభాష్ కుమార్ నూతన ప్రబంధకారిణి కమిటి అధ్యక్షులుగా పల్లె రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పెద్ది సుధాకర్, కోశాధికారి గా సింధే వినోద్ కుమార్, సంచాలిత సమితి అధ్యక్షులుగా అరవ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బోర్లా నారాయణ, కోశాధికారిగా శ్రీ ఆవుల బాల నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలకు అధ్యక్షుడుగా ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని వచ్చే విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలను ఉన్నతవిద్యా పాఠశాలగా అభివృద్ధి చేసి కావలసిన భవనాలను ఏర్పాటుచేస్తానని సభాముఖంగా తెలియజేశారు. సమావేశంలోని పురప్రముఖులందరూ వీరికి అభినందనలు తెలియజేశారు.

# పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండలం బి.కొత్తపల్లి గ్రామం నందు పశు సంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేక దూడల ప్రదర్శనను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ మరియు వైసీపీ రైతు విభాగం మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు జి నాగిరెడ్డి పాల్గొని పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ శారదమ్మ పాల్గొని శిబిరంలో ప్రదర్శించిన 55 ఆరోగ్యవంతమైన లేగ దూడలను పరిశీలించి వాటి యజమానులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు ప్రదర్శనలో పాల్గొన్న మిగతా దూడల యజమానులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది. శిబిరంలో 450 గొర్రెలకు నట్టల నివారణ మందు త్రాపించారు. 52 పశువులకు గర్భాకోశ వ్యాధుల చికిత్సను అందించారు. 55 దూడలకు డీవార్మింగ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గొర్రెల అభివృద్ధి విభాగం సహాయ సంచాలకులు డా. రమణా రెడ్డి మరియు సంయుక్త సంచాలకులు డా. గీతా ప్రియ లు రైతులకు మేలైన యాజమాన్య పద్ధతుల్లో లేగ దూడల పోషనను గురించి వివరించారు. ఖాజీపేట సహాయ సంచాలకులు డా. మురళి గారు ఏడాదికి ఒక దూడ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎల్‌డిఏ డా. శివ రామి రెడ్డి, డా. శరత్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్య నాళికలకు ప్రభుత్వం 850 రూపాయల సబ్సిడీ అందిస్తోందని, రైతులు కేవలం 500 రూపాయలు చెల్లించి లింగ నిర్ధారణ వీర్యంను ఉపయోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ రమణయ్య జిల్లా గొర్రెల అభివృద్ధి విభాగం సహాయ సంచాలకులు డాక్టర్ రమణ రెడ్డి ఎర్రగుంట్ల ఏడి డాక్టర్ మునయ్య ఏడి డాక్టర్ గీత ప్రియ ఖాజీపేట సహాయ సంచాలకులు డాక్టర్ మురళి డి ఎల్ డి ఓ డాక్టర్ శివరాం రెడ్డి మరియు డాక్టర్ శరత్ ఏటూరు పశు వైద్య అధికారి డాక్టర్ మునియ్య ఆంజనేయ కొట్టాలు పశువైద్య అధికారి డాక్టర్ రామచంద్ర గారు సుంకేసుల పశు సహాయకులు భగీరథి, ముత్తులూరుపాడు పశు సహాయకులు మనీ బి కొత్తపల్లి పశు సహాయకులు మానస పాల్గొన్నారు

# నిరక్షరాస్య నిర్మూలనే ఉలన్ ప్రాధాన్యత : ఎంపీడీవో జ్యోతి




కమలాపురం, మేజర్‌న్యూస్: వయోజన విద్యను ప్రోత్సహిస్తూ నిరక్షరాస్య నిర్మూలన ధ్యేయంగా వులాన్ కార్యక్రమం చేపడుతున్నామని ఎంపీడీవో జ్యోతి తెలిపారు సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం మీటింగ్ హాల్ లో వయోజన విద్య(యుఎల్ఎల్ఏఎస్)వాలంటీర్ టీచర్లకు, వివో ఏలకు మరియు కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌లకు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 మార్చి, 19వ తేది లోపు మండల వ్యాప్తంగా 590 మంది చదువడం రాయడం రాని మహిళా వయోజనులకు చదువు నేర్పించే కార్యక్రమమే ఉల్లాస్ అని తెలిపారు.వయోజన విద్య సూపర్వైజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన వయోజన విద్యా వాలంటీర్ టీచర్లు మహిళా వయోజనులకు అక్షర వెలుగు సంక్షిప్త వాచకాన్ని ఉపయోగించి మరియు టిసిఎస్ వారు అందించిన వీడియో ఆడియో లఘు చిత్రాలను చూపిస్తూ విద్యను నేర్పించవలసి ఉంటుందని సూచించారు. మండల వ్యాప్తంగా 590 మంది డ్వాక్రా మహిళలు వయోజన విద్య నేర్చుకొనుటకు ఆసక్తి చూపారని వారందరికీ రాబోయే రోజులలో ఫంక్షనల్ లీటరసి, డిజిటల్ లిటరసీ,లీగల్ లిటరసీ ఫైనాన్షియల్ లిటరసి మొదలగు అంశాలపైన అవగాహన కల్పించవలసి ఉంటుందన్నారు. టీసీయస్ వారు రూపొందించిన డిజిటల్ ఆడియో వీడియో అక్షరాశ్యత లఘు చిత్రలా ప్రదర్శన ద్వారా శిక్షణ పూర్తి చేశారు.తదనంతరం మాస్టర్ ట్రైనర్ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు ఏపీఎం గంగాధర్, వయోజన విద్యా సూపర్ వైజర్ ఎంఈఓ-1,, ఎంఈఓ-2, ఐసిడిఎస్ సూపవైసర్స్ చేతుల మీదుగా వయోజన విద్యా క్యాలెండరు ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న వయోజన విద్య వాలంటీర్ టీచర్లు, వివో ఏ లు,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కుమార్ బాబు,ఓబయ్య, గోపాల్ రెడ్డి, రవి,ఓబులేసు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన శ్రీ సిద్దేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ

యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండలంలోని పాత కలమల్ల గ్రామం లోని సర్వే నెంబర్ 127 నందు వెలసిన శ్రీ సిదేశ్వర స్వామి దేవాలయ మాన్యం ప్రభుత్వ ఇనాం 63 ఎకరములను దేవాలయము కి నిత్యం దూప,దీప నైవేద్యాలు వంటి కైంకర్యముల నిర్వహణ కొరకు రేనాటి ప్రాంతాన్ని పరిపాలించిన ధనుంజయ మహారాజు ఇవ్వడమైనది అయితే ఈ భూములకి సంబంధించిన 63 ఏకరముల మాన్యం భూమి కౌలు (గుత్తని )కొత్త కలమల్ల గ్రామ సమీపంలో కొంతమంది సంబందించిన రైతుల పొలంలో ఒక శివాలయం నిర్మాణం చేసుకొని అదే సిద్ధేశ్వర ఆలయంగా ఎండోమెంట్ శాఖ ద్వారా ఆలయ మాన్యం భూముల కౌలును 2011 సంవత్సరం నుండి నేటి వరకు పొందుతున్నారు కావున మొత్తం రెవిన్యూ రికార్డ్స్ పరిశీలన చేసి త్వరిత గతిన ఈ వివాదం పరిష్కారం చెయ్యాలని ఒక గుడికి సంబందించిన మాన్యం కౌలు గుత్త నీ మరొక గుడికి కేటాయించిన దేవాదాయ శాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని పాత కలమల్ల లోని శ్రీ సిదేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం కడపకి వెళ్లి న్యాయం చేయాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కి వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ ఈ సున్నితమైన అంశం నీ 15 రోజుల్లోపు సమగ్రమైన విచారణ దర్యాప్తు జరిపి రికార్డ్స్ ఆధారంగా నిజనిర్ధారణ చేసి పరిష్కరించాలని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కడప వారికి జిల్లా రెవెన్యూ అధికారులకి ఆదేశాలు ఇచ్చారు సమస్య పై స్పందించిన కలెక్టర్ గారికి ఆలయ కమిటీ వారు కలమల్ల గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత

## వల్లూరు ఏఎస్ఐ ప్రసాద్



వల్లూరు,మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పుష్పగిరి గ్రామంలో అక్రమ మద్యం బాటిళ్లను పట్టుకున్న వల్లూరు పోలీసులు, వారి వివరాల మేరకు వల్లూరు మండలం పుష్పగిరి గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో సీఐ రోషన్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమ మద్యం అమ్ము తున్న వ్యక్తిని పట్టుకొని 12 బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్న ఏఎస్ఐ ప్రసా ద్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం మండల పరిధిలో ఎక్కడ అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు..

# చిన్రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి మండలం, వెల్లంవారి పల్లెకు చెందిన కందుల చిన్రెడ్డి అనారోగ్యంతో స్వర్గస్థులు అయ్యారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, నాగరాజు వెల్లం వారి పల్లెకు పోయి చిన్ రెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్రాత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని తెలియజేశారు.

# యుసిఐఎల్ తుమ్మలపల్లి ఆద్వర్యంలో మెగా వైద్య శిబిరం

మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రాజెక్టు జియం యం.ఏస్ రావ్, వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి





వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక భూమయ్యగారి పల్లిలో ఉన్నటువంటి కళ్యాణమండపంలో యు.సి.ఐ.ఎల్ తుమ్మల పల్లి ప్రాజెక్టు ఆద్వర్యం లో సోమవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం ను ఘనంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా గుండె, కంటి,బ్లడ్ షుగర్, బి.పి, ఈ.సి.జి, 2d- ఎకో వంటి జబ్బులకు కిమ్స్- సవేరా ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల చేత వైద్యం చేయించటం జరిగినది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలు తుమ్మలపల్లి, భూమయ్య గారి పల్లి, రాచకుంటపల్లి, మబ్బుచింతలపల్లి, కొట్టాల నుండి సుమారు 400 మందికి పైగా ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరం కి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కు సంబంధించిన అవగాహన సదస్సును కూడా నిర్వహించడం జరిగినది. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం ప్రస్తుత కాలంలో భారత దేశంలో ఉధృతంగా వ్యాపిస్తున్న గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నిర్మూలించడం. ఈ సదస్సులో డాక్టర్ ఉదయిని, గైనకాలజిస్ట్, 9 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా HPV వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది.కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద జరుపబడిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. వేల రూపాయలు ఖర్చయ్యే వైద్య పరీక్షలను యు.సి.ఐ.ఎల్ వారు ఉచితంగా వైద్యం చేయించడం చేత స్థానిక ప్రజలు హర్షం



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బయపు రెడ్డి స్థానిక ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించవలసినదిగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తొలుత జనరల్ మేనేజర్ ఎమ్మెస్ రావు మరియు మిల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్,జడ్పీటీసీ బయపు రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తుమ్మలపల్లి సి.ఎస్.ఆర్ హెడ్ డాక్టర్ బి. నవీన్ కుమార్ రెడ్డి మరియు సి.ఎస్.ఆర్ కోఆర్డినేటర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైన్ ఏజెంట్ కిషోర్ భగత్, డీ.జీ.ఎం శ్రీకాంత్, మైన్ మేనేజర్ శ్రీను డాక్టర్లు మతి హిమబిందు, హరి నాయక్, సూపరింటెండెంట్ రాజేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్‌కు శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు

కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్ : సెర్బియాలో జరిగే వరల్డ్ స్కూల్ చెస్ ఛాంపియన్‌షిప్‌కు శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు హాజరు అవుతున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణిరెడ్డి చెప్పారు. కాకినాడలో జిల్లాలోని పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో జనవరి నెలలో జరిగిన జాతీయ స్కూల్ చెస్ చాంపియన్ షిప్ పోటిల్లో శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన తలారి తనుశ్రీ, తలారి కౌశిక్ లు ప్రతిభ చూపడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు మార్చి 19 నుంచీ 29 వరకు సెర్బియాలో జరిగే వరల్డ్ స్కూల్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటిలకు ఎంపికైనట్లు చెప్పారు. వరల్డ్ స్కూల్ చెస్ ఛాంపియన్‌షిప్ కు ఎంపికైనా విద్యార్థులకు సోమవారం కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు అభినందించి నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులను కూడ అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం హర్షించదగ్గ విషయమని కరస్పాండెంట్ చెప్పారు. విద్యార్థుల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

బంగారు పతకం సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే పుత్రా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడలలో కూడా రాణించాలని ముమ్ముందు మంచి పథకాలు సాధించి స్కూలుకు అలాగే కమలాపురంకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విద్యార్థినులను ఆయన సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక డా. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు కర్లింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాణించారని తెలిపారు. ఈ నెల 15 నుంచి జమ్ము అండ్ కాశ్మీర్లోని గుల్మార్గ్ జరిగిన నాల్గవ జాతీయ కర్లింగ్ ఛాంపియన్ షిప్-2025 పోటీల్లో పాల్గొన్న మంచి ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచారని అందులో టెన్త్ విద్యార్థిని బి.దీక్షిత బాలికల విభాగం, మిక్స్డ్ డబుల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించగ అలాగే 9వ తరగతి విద్యార్థిని బి. హారిక మిక్స్డ్ డబుల్స్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిం మంచి ప్రతిభ కనబరిచినందుకు . విజేతలతో మెడల్స్, ప్రశంశా పత్రాలతో అభినందించారు. మరిన్ని పోటీల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించిన పి ఈ టి చంద్రకళావతి, విద్యార్థిని తండ్రి నీ కూడా అభినందిస్తున్నామన్నారు విజేత అయిన వారికి ఒకరికి 10000 ఒకరికి 5000 నగదును వారికి అందించారు.

# నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులు పరిశీలించనున్న కలెక్టర్

## పులివెందుల నియోజకవర్గంలో 29న కలెక్టర్ పర్యటన



పులివెందుల మేజర్ న్యూస్ : ఈనెల 29 వతేదిన జిల్లా కలెక్టర్ పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తుంటున్నారు. ప్రధానంగా నిలిచిపో యిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించటానికి అలాగే ఇటీవలే పూర్తిచేసిన సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ క్యాంపస్ ను లాంఛనంగా ప్రారంభించడానికి, వస్తున్నారు. ఉదయం నుండీ క్రింద పేర్కొన్న పనులను పరిశీలించి సాయంత్రం 4 గంటలకు సింహాద్రిపురం జడ్పీహెచ్ స్కూల్ చేరుకొంటారు. పులివెందుల నియోజకవర్గంలో సుమారు 70 శాతం పూర్తి అయ్యి నిలిచిపోయిన అత్యంత ప్రాధాన్యత కల్గిన పనుల వివరాలు పులివెందుల పట్టణంలో భూగర్భ డ్రైనేజి పనులను 65 కోట్లతో చేపట్టి 44 కోట్లు ఖర్చుచేశారు ఇంకో 21 కోట్లు నిధులు విడుదలచేస్తేగాని అది ఉపయోగంలోకి రాదు కావున వెంటనే బ్యాలన్స్ వర్క్ చేపట్టేలా చర్యలు తీసుకో నున్నారు. పులివెందుల పట్టణంలో భూగర్భ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేటప్పుడు ఉన్న సిమెంట్ రోడ్స్ ను పగలకొట్టారు ప్రస్తుతం వాటిని నిర్మించడానికి సుమారు 20 కోట్లు మంజూరు చేయవలసి ఉంటుంది. పులివెందుల పట్టణం లోని పాత బస్టాండునుండి రాణితోపు పార్క్ రోడ్ పనులు అసంపూర్తిగా మిగిలి పోయాయి వీటినీ పూర్తిచేయడానికి 2 కోట్లు నిధులు కావలి. పులివెందుల పట్టణంలోని శ్రీరామ హల్ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉంది ఈ రహదారి నిర్మాణం పూర్తిచేయడానికి 2 కోట్లు నిధులు అవసరం ఉంటుందని అంచనా వేశారు. వేంపల్లి గ్రామంలోని అడ్డ రోడ్ నుండీ గండి రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి 2 కోట్లు కావలసి ఉంటుంది.పులివెందుల మినీ సెక్రటేరియట్ లో ఆడిటోరియం అసంపూర్తిగా ఉంది దీన్ని పూర్తిచేసి వినియోగంలోకి తేవడానికి 2 కోట్లు కావలసి ఉంటుంది. పులివెందుల నియోజకవర్గంలో ఎన్నో పనులు మధ్యలో నిలబడిపోయాయి అయితే ఇవి ప్రజలకు అత్యంత అవసరమైనవి కావున మంజూరు అయ్యేలా చూడడం కొరకు కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నారు కావున వీటికి సంబందించిన అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధముగా ఉండాలన్నారు. అలాగే కలెక్టర్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న బుడ్డ శనగ పైరును, తెగుళ్లతో నిలువునా ఎండిపోతున్న చీని చెట్లను సైతం పరిశీలిస్తారు కావున వ్యవసాయ మరియు ఉద్యాన పంటల జిల్లాస్థాయి అధికారులు సైతం కలెక్టర్ పర్యటనలో పాల్గొనాలన్నారు.

# ఖాజీపేట మండలం సన్నుపల్లెలో దొంగతనం



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలంలో దొంగలు విజృంభిస్తున్నారు ఆదివారం తెల్లవారుజామున భూమాయపల్లి గ్రామ సమీపన ఉన్న భీమలింగేశ్వర స్వామి గుడిలో దొంగలు హుండీని కొల్లగొట్టారు అదే రోజు సిద్ధాంతి పురం రాముల స్వామి గుడిలో దొంగలు హుండీని కొల్లగొట్టారు.. అలాగే సోమవారం తెల్లవారుజామున సన్నుపల్లి గ్రామంలో తుమ్మలూరు రవీంద్రారెడ్డి అనే వ్యక్తి ఇంటిలో దొంగలు చొరపడి 13 తులాల బంగారు లక్షా యాభయి వేల రూపాయల నగదును కొల్లగొట్టారు. రవీంద్ర రెడ్డి ఇంటి పైన నిద్రిస్తుండగా దొంగలు ఇంటిలోకి చొరపడి దొంగత నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మోహన్ తెలిపారు. దేవాలయాల్లో సిసీ కేమారాలు అమర్చుకోవాలని ఆలయధర్మ కర్త లకు సూచిం చారు. త్వరలోనే కేసులని ఛేదించి దొంగలను పట్టుకుని సొత్తుని రికవరీ చేస్తామని తెలిపారు.

## దాదాపు 14 గేదెలకు గర్భకోశ పరీక్షలు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** సోమవారం పెద్ద కారంపల్లి పంచాయతీ పరిధిలోని ములక్కాయలపల్లి హస్తివారిపల్లి గుండాలపల్లి మరియువరద య్యగారిపల్లి పల్లి పంచాయతీ వివిధ గ్రామాలలో ఆవులకు దూడలకు నట్టల నివారణ మందులు దాదాపు 485 మరియు దాదాపు 190 ఆవులు గేదెలకు దూడలకు పిడుదులు గోమారులు పిచికారి చేయడం జరిగినది ప్రాంతీయ పశువైద్యశాల రాజంపేట డాక్టర్ కే ప్రతాప్ ప్రారంభించడం జరిగినది కార్యక్రమంలో భాగంగా2750 గొర్రెలకు నట్టల నివారణ మందులు త్రాపించడం జరిగినది సహాయ సంచాలకులు మాట్లాడుతూ దాదాపు 14 గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించడం జరిగినది.సరైన యాజమాన్య పద్ధతులు మరియు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతను వివరించడం జరిగినది అత్తిరాల పశు వైద్యాధికారిణి కే భాగ్యవతి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం వరదయ్య వి ఎల్ వో యు ఆనంద్ బాబు ఎల్ ఎస్ ఏ లోలు వెంకటసుబ్బయ్య సుదర్శన్ రెడ్డి ఏహెచ్‌ఏలు రాజేంద్ర ప్రియాంక గంగరాజు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారండి

### – స్వచ్ఛంద సేవకురాలు సాగుబడి లావణ్య రెడ్డి

**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని,18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక వ్యక్తీ రక్తదానంపై అవగాహన ఏర్పరచుకొని అత్యవసర సమయాలలో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్వచ్ఛంద సేవకురాలు సాగుబడి లావణ్య రెడ్డి అన్నారు.సోమవారం ఆమె కుమారుడు కార్తికేయ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నల్లవీర గంగాభవానీ ఆలయ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో పలువురు రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని పద్దెనిమిది సంవత్సరాలు వయసు దాటిన యువతీ యువకులు రక్తదానం చేయటానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేయదలచిన వారు,రక్తం అవసరం ఉన్న వారు దేశవ్యాప్తంగా లక్షలాది రక్తదాతల వివరాలు కలిగిన వెబ్‌సైట్ మరియు మొబైల్ ఆప్ "ఫ్రెండ్స్ 2 సపోర్ట్"ని సందర్శించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు డాక్టర్ ప్రవీణ్,సిబ్బంది,కార్యక్రమ నిర్వాహకులు సాగుబడి ఆనంద్ రెడ్డి, లావణ్య రెడ్డి,కార్తికేయ రెడ్డి,లక్ష్మీకాంత,సాగుబడి పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరుసుబ్బరాజుకి నివాళులుఅర్పించిన కుమారులు బాల సుబ్రహ్మణ్యంరాజు ,శివ రాజు,చంద్ర రాజు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం బొమ్మ వరంలో గూడూరు సుబ్బరాజుకి గణ నివాళులు అర్పించిన కుమారులు బాల సుబ్రహ్మణ్యం రాజు, శివ రాజు,చంద్ర రాజు అంతేకాకుండా వారితోపాటు గ్రామ ప్రజలు స్నేహితులు బంధువులు సర్పంచ్ గంగురాజు, ఎంపీటీసీ గౌరీ శంకర్ రాజు, బ్రదర్స్ చెంగల్ రాజు రామ రాజు ,బంధుమిత్రులు మొదలగువారు నివాళులర్పించడం జరిగినది.



## 7న హైదరాబాద్ కేంద్రంగా జరుగును వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### గండికోట వెంకటేష్



**పీలేరు మేజర్‌న్యూస్ :** అభినవ్ అంబేద్కర్ మహాజననేత మన శ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల కార్యవర్గ సమావేశం సోమవారం పీలేరు నియోజకవర్గ కేంద్రం పీలేరులోని టిటిడి కళ్యాణ మండపంలో ఎం.ఎస్.పి పిలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.ఎస్.పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా మహాజన నేత మంద మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని అందులో భాగంగానే హైదరాబాద్ కేంద్రంగా ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు, లక్షల డబ్బుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాలు 66 మండలాల నుండి ప్రతి గ్రామం నుంచి ప్రతి ఇంటి నుంచి విద్యార్థులు యువకులు నిరుద్యోగులు, ఉద్యోగస్తులు పెద్దలందరూ కూడా చంకన డప్పు వేసుకొని హైదరాబాద్ కేంద్రానికి రావాలని పిలుపునిచ్చారు , ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి భారీ ఎత్తున ఫిబ్రవరి 7న కార్యక్రమానికి తరలించడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజక వర్గాలకు 66 మండలాలకు సంబంధించిన పని విభజనలో భాగంగా బాధ్యులను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిపాక వాసుదేవరావు మాదిగ, జిల్లా నాయకులు చిన్న గోపి మాదిగ, తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, చిత్తూరు జిల్లా సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, సీనియర్ నాయకులు వావిళ్ళ శివయ్య మాదిగ,చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి సంగీతం అనిల్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హిమాచలపతి, జిల్లా సీనియర్ నాయకులు ముట్టుకూరు గోపాల్ మాదిగ, తలారి రఘురాం మాదిగ, సోమల మొగిలి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిపట్టు రాఘవయ్య మాదిగ,తిరుపతి జిల్లా కార్యదర్శి, నాయకులు నరేష్ వద్దెర, చంద్రగిరి నియోజవర్గం సీనియర్ నాయకులు పల్లిపాగు నాగరాజు, కత్తి ఓబులేసు, మఠం నాగప్ప, జీడి నెల్లూరు రాజేష్, రొంపిచర్ల ఎం.ఎస్.పి నాయకులు జల్లు గిరిబాబు ,ఓబులేష్,అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, ముస్తూరు విశ్వనాథ, దండు రమణ, గంటపార నాగరాజ, పీలేరు నియోజకవర్గం ఎంఆర్పీఎస్ కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ మండలనాయకులు పీలేరు చరణ్ కుమార్, రెడ్డి కుమార్, నరసింహ,కలికిరి గురు ప్రసాద్, వాల్మీకిపురం గంత బాలకృష్ణ, కె.వి పల్లి రాము, గంగాధర,పాల్గొన్నారు.

## ఇంటింటి కుష్టు వ్యాధి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### – డాక్టర్ కావ్యగంధ



**కలికిరి మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా జనవరి 20నుండి ఫిబ్రవరి 2వరకు రెండు వారాలపాటు ఇంటింటి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నామని మెడికుర్తి వైద్య అధికారి డాక్టర్ కావ్యగంధ అన్నారు. మండలంలోని జ్యోతిరావు పూలే బాలికల గురుకుల విద్యార్థులకు మరియు చెరువుముందర పల్లి లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా ప్రజలకు డి. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు డాక్టర్ కావ్య గంధ ఆధ్వర్యంలో హెల్త్ ఏడ్యూకేటర్ మహమ్మద్ రఫీ కుష్టు వ్యాధి సర్వే మరియు లక్షణాలు, వ్యాధి కారక క్రిమి పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హెల్త్ ఏడ్యూకేటర్ మాట్లాడుతూ ఈ సంవత్సరము కుష్టువ్యాధి ఇంటింటి సర్వేను "అంగవైకల్యాన్ని నివారించడానికి ముందుగానే కుష్టువ్యాధిని గుర్తించి చికిత్స ను అందిస్తాము"అనే తీమ్ తో చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మండలం లోని 14 సచివాలయాలలో ఉన్న ఏ. ఎన్. ఎమ్ లకు మరియు ఆశాకార్యకర్తలకు, పురుష కార్యలర్తలకు సర్వే పై శిక్షణ ఇవ్వడం జరిగిందని మరియు క్షేత్రస్తాయి లో సర్వే చేయనున్న ఆశాకార్యకర్తలకు మరియు పురుష వాలంటీర్ లకు ఆయా పి. హెచ్. సి లలో ఇంటింటి సర్వే పై శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈనెల 20 వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 2వ తేదీ వరకు ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే ఆశాకార్యకర్త లు మరియు ఎంపిక చేయబడిన మగ కార్యకర్తలు చేస్తున్నారని తెలిపారు. కుష్టువ్యాధి ఒక సూక్ష్మ క్రిమి వల్ల వస్తుందని స్పర్శ లేని మచ్చలు, రాగి రంగులో ఉండి మచ్చ పై భాగం లో వెంట్రుకలు మొలచవని, నొప్పి ఉండదని, మిన, మిన మని మెరుస్తూ ఉంటాయని, శరీరంలో ఏ భాగం లో నైనా ఉండవచ్చునని, ఒక మచ్చ నుండి ఐదు మచ్చలు లోపు ఉంటే పాసి బాసిల్లయి అంటారు. ఇందుకు 6 నెలలు చికిత్స, ఒకవేళ ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే మల్టీ బాసిల్లయి అంటారు. ఇందుకు ఒక సంవత్సరం పాటు మందులు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. కుష్టు వ్యాధికి చికిత్స మరియు పరీక్షలు పూర్తిగా ఉచితం గా అందిస్తామని, కుష్టు వ్యాధి సర్వే లో మగ కార్యకర్తలు ఆశాకార్యకర్తలు ఒక టీమ్ గా వెళ్లి సర్వే చేస్తారని సర్వేకు ప్రజలు సహకరించి శరీరం పై ఉన్న అనుమానిత స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే సర్వే బృందంచే పరీక్ష చేయించుకుని కుష్టు వ్యాధి కాదని నిర్ధారణ చేసుకోవాలని కోరారు. సర్వే చేయు బృందం అనుమానిత కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించి వారిని పి. హెచ్. సి. వైద్య బృందం చే మరొక్కసారి స్క్రీనింగ్ చేయించి ఒకవేళ నిర్ధారణ ఐతే వారికి ఎమ్. డి. టి (బహుళ ఔషద చికిత్స )వెంటనే ప్రారంభిస్తారని అన్నారు. ఇలా తొలిదశ లోనే వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం వల్ల అంగవైకల్యం రాకుండా నివారించ వచ్చునని తెలిపారు. సర్వే కొరకు ఏ రోజు వారి గ్రామానికి వస్తారు అనే సమాచారం ఆశాకార్యకర్తలు ముందురోజు తెలియచేస్తారని తెలిపారు. కుష్టువ్యాధి పై అవగాహనార్యాలీనిర్వహించడంజరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్, ఎమ్. ఎల్. హెచ్. పి లు నాగవేణి, సైరా భాను, ఏ.ఎన్.ఎమ్లురమాదేవి, నఫీశా, ఆశాకార్యకర్తలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

### – యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైదేహి హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సహకారంతో తుమ్మరకుంట నందు సోమవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మంది క్యాన్సర్ బాధితులకి ఉచితంగా బస్ సౌకర్యం కల్పించి శస్త్రచికిత్సలు చేయిస్తామని వైదేహి హాస్పిటల్ తరుపున డాక్టర్ లోకేష్ భరణి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ మాట్లాడుతూ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రజలు చక్కగా సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఎందుకు సహకరించిన వైదేహి ఆసుపత్రి యాజమాన్యం,వైద్యులకి కృతజ్ఞతలు తెలియజేశారు.మున్ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.రవికుమార్,ఎంఈఓ గౌస్ పీర్,బూర్లపల్లి స్కూల్ ఉపాధ్యాయులు రెడ్డెప్ప రెడ్డి,తుమ్మరకుంట –1రాజేశ్వరి,ప్రేమ స్వరూప రాణి ఏఎన్ఎం,విజయలక్ష్మి ఫీహెచ్ఓ,ఆశవర్కర్లు వెంకటరమణమ్మ, తులసి,రెడ్డెమ్మ, గంగరాణి,సచివాలయం సిబ్బందితో పాటు ముఖ్య అతిధులకు స్థానికులు గడ్డం గంగిరెడ్డి,గిరి స్వామి,బూర్లపల్లి సర్పంచ్ సుబ్బిరెడ్డి యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ సభ్యులు అనిల్,చంద్రశేఖర్,రెడ్డిబాషా, మౌని,చంద్ర విశ్వనాథ్,శ్రీనివాసులు,శ్రీకాంత్ హాస్పిటల్ క్యాన్సర్ వైద్య సిబ్బంది డాక్టర్ హరీష్,డాక్టర్ కిరణ్,డాక్టర్ లోకేష్,ఎకో సిబ్బంది పాల్గొన్నారు.హాస్పిటల్ సిబ్బందికి భోజన వసతి గడ్డం గంగిరెడ్డి,మైక్ సెట్ బుచ్చిగారి సుబ్బి రెడ్డి,లక్ష్మీనారాయణ బూర్లపల్లి,నీరు వసతి శ్రీరామ రాజేష్ తుమ్మరకుంటలు కల్పించారు.

# ఆరోగ్యానికి భరోసానిచ్చే అరటిపండు

పులివెందుల, మేజర్‌న్యూస్ : అనేక పోషకాలతో నిండిన అరటిపండు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఎనర్జీ బూస్టర్ గానూ పనిచేస్తుంది. దీనిని రోజూ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండు పొటాషియం, మెగ్నీ షియం, విటమిన్ బి6, ఫాస్పరస్ వంటి విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. జీర్ణశక్తిని బలోపేతం చేయడంతోపాటు ఎముకల బలానికీ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ ముందు ఉంటుంది. బరువుతోపాటు రక్తంలో చక్కెరనూ నియంత్రణలో ఉంచుతుంది. అయితే.. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అరటిపండు.. కొందరికి అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది. అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా బాధితులూ.. అరటిపండుకు దూరంగా ఉంటేనే మంచిది. అలాంటివారు అరటిపండు తింటే.. అలర్జీ రియాక్షన్స్ ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా అరటిపండును మితంగానే తీసుకోవాలి. ఎక్కువగా తింటే.. మలబద్ధకం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, కడుపుబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశమూ ఉంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు అరటిపండును ఎక్కువగా తినకూడదు. ఇందులో పొటాషియం అధికంగా లభిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే.. మూత్రపిండాలకు పొటాషియాన్ని విసర్జించడం కష్టమైపోతుంది. అరటిపండులో ఉండే పొటాషియం..



బీపీ బాధితులకు చేటు చేస్తుంది. అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ పండును తినకుంటేనే మంచిది. అధిక బరువుతో బాధపడేవారు, బరువు తగ్గుదామని అనుకునేవారు కూడా అరటిపండును ఎక్కువగా తినకూడదు. అరటిపండులో ఫ్రక్టోజ్ ఎక్కువ. దీంతో.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అవి కొవ్వుగా మారి.. మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అరటిపండులో చక్కెర శాతం ఎక్కువ. అందువల్ల.. మధుమేహ రోగులకు ఇది అంతగా మేలు చేయదు. కాబట్టి, డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు దీన్ని పక్కనపెట్టడమే మంచిది.

# తాటిబెల్లంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

పులివెందుల, మేజర్‌న్యూస్: మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం రోజూ అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. బేకరీ పదార్థాలు, జంక్ ఫుడ్, నూనె పదార్థాలు, స్వీట్లను ఎక్కువగా తింటున్నారు. దీని వల్ల రోగాల బారిన పడుతున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ఇక ప్రకృతి మనకు అందిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో తాటి బెల్లం కూడా ఒకటి. దీన్ని మనం రహదారుల పక్కన చూడవచ్చు. చాలా మంది తాటిబెల్లాన్ని విక్రయిస్తుంటారు. అయితే తాటి బెల్లంను అది ఉన్న రంగు కారణంగా చాలా మంది ఇష్ట పడరు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే తాటి బెల్లంను ఇప్పుడే తినడం మొదలు పెడతారు. అన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది.



### రక్తహీనతకు ఔషధం..

తాటిబెల్లంలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో రక్తం ఎక్కువగా తయారవుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి తాటిబెల్లం చక్కని ఆప్షన్ అని చెప్పవచ్చు. రోజువారి ఆహారంలో తాటిబెల్లాన్ని తింటుంటే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే ఇందులో మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా నరాల బలహీనత తగ్గుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తాటిబెల్లలను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. దీంతో కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా చూసుకోవచ్చు.

### ఎముకల ఆరోగ్యానికి..

తాటిబెల్లంలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. తాటి బెల్లంలో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారికి తాటిబెల్లం ఒక వరం అనే చెప్పవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు, తాటిబెల్లాన్ని మహిళలు తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలో దెబ్బ తిన్న కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో స్త్రీలలో వచ్చే సమస్యలు తగ్గుతాయి.

### జీర్ణ సమస్యలకు..

తాటిబెల్లంలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మలబద్దకం, అజీర్తి సమస్యలను తగ్గిస్తుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపుతుంది. క్యాన్సర్ కారకాలతో పోరాడి క్యాన్సర్ను నివారించే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. అలాగే తాటిబెల్లంను తింటే పొడి దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ ఒక టీస్పూన్ గాటిబెల్లం తినడం వల్ల మైగ్రెయిన్ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అధిక ఐరువును తగ్గించేందుకు ఈ బెల్లం ఎంతగానో పనిచేస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక తాటి బెల్లం మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చి వాడండి. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## తిరుపతి తొక్కిసలాటలో జరిగిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి భద్యులపై చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ డిమాండ్

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో టీటీడీ దేవస్థానం,ప్రభుత్వం వైఫల్యం పూర్తిగా స్పష్టం అవుతుందని జరిగిన సంఘటన పై సమగ్ర దర్యాప్తు జరిపి భద్యుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో తొక్కిసలాట ఘటన జరిగిందని అన్నారు.భద్రతా లోపం స్పష్టంగా కనపడుతున్నది అన్నా రు. తొక్కిసలాటలో మరణించిన కుటుంబాలకు డివైఫ్ఐ గా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు.మరణించిన కుటుంబాలకు టీటీడీ 25 లక్షల రూపాయలు చెల్లించి చేతులుదులుపుకోవడం సరైనది కాదని మర ణించిన ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించి మర ణించిన కుటుంబంలో ఒక్కరికీ టీటీడీ లో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.మొత్తం రాష్ట్రంలో సిబ్బంది ప్రధాని పర్యటనలో విశాఖకు తరలించిన నేపథ్యంలో తిరుపతిలో భద్రత సి బ్బంది లోపం ఏర్పడిందని పోలీసు శాఖలో కూడా ఖాళీలు భర్తీలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని అన్నారు.వెంటనే ఎస్సై కానిస్టేబుల్ పోస్టులు భర్తీచేసి ఇటువంటి సం ఘటనలు భవిష్యత్తులో పునరావృ తం కాకుండా జరిగిన సంఘట నపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.




# ఉత్తమ ఆశా కార్యకర్తగా ప్రశంస పత్రం



కలసపాడు, మేజర్‌న్యూస్ : రిపబ్లిక్తే సందర్భంగా కడప డిఎంహెచ్ఓ కార్యాలయంలో కలసపాడు మండలం చెన్నుపల్లె గ్రామ ఆశా కార్యకర్త పద్మావతి జిల్లా వైద్యధికారి నాగరాజు చేతుల మీదుగా ఉత్తమ ఆశా కార్యకర్తగా ప్రశంసా పత్రం అందుకున్నారు. దీంతో పద్మావతిని మండల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శైలజ, డాక్టర్ కంభం పాటి సాయి తేజ అభినందించారు. ప్రతి ఆశ కార్యకర్త ఆమెలా కష్టపడి పనిచేస్తే ఇలాంటి ప్రశంసలు అందుకుంటారని అన్నారు.

# వేంపల్లి - రాయచోటి రోడ్డును, కడప - రేణిగుంట రోడ్డును త్వరగా పూర్తి చేయాలి

**రాయచోటి – వేంపల్లి రోడ్డు ఎన్ ఎచ్ 440 లో భాగం.**

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



వేంపల్లి, మేజర్‌న్యూస్: అన్నమయ జిల్లా లోని రాయ చోటి నుంచి కడప జిల్లాలో వేంపల్లి వరకు.54 కిలోమీటర్ల పొడవు. విస్తరణ – వెడల్పు క్రింద రు 440 కోట్లతో మంజూరు అయింది. హైదరాబాద్ కు చెందిన ఎస్ఆర్కె కన్స్ట్రక్షన్స్ సంస్థ టెండర్ దక్కించుకుంది. 2022 మే 2 న ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం 2024 మే 1కి పనులు పూర్తి కావాలి. ముందు వున్న రోడ్డును త్రవ్వేసారు. అక్కడక్కడ పనులు చేసారు. 22 శాతం పని అయిపోయింది.78 శాతం పని అలానే వుంది. వై కాపా నాయకుల కమీషన్ల కక్కుర్తితో పనులు ఆగిపోయాయి. ఈ లోపల కాంట్రాక్టర్ చనిపోయారు. పనులు పూర్తిగా నిలిచిపోయాయి. 3 ఏళ్ల నుంచి ఈ రోడ్డు మీద ప్రయాణికులు,డ్రైవర్లు,వాహనదారులు నరకం చూస్తున్నారు. గంట ప్రయాణానికి గాను 2 గంటలు పడుతోంది. వాహనాలు, వళ్ళు గుళ్ళ అవుతున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు చేపట్టి ఈ రోడ్డును పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

### కడప – రేణిగుంట రోడ్డు

ఈ రోడ్డు ఎన్ హెచ్ 716 లో అంతర్భాగం. పొడవు 122 కిలోమీటర్లు.కేంద్ర ప్రభుత్వం 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హై వే గా రు 2254 కోట్లు మంజూరు చేసింది.టెండర్లు కూడా అయిపోయాయి. విజయవాడ కు చెందిన లక్ష్మీ ఇన్ఫ్రా సంస్థ 2023 అక్టోబర్లో టెండర్ దక్కించుకుంది.15 నెలలైనా ఇంకా పనులు ప్రారంభం కాలేదు.ఈ రోడ్డు చాలా రద్దీగా ఉంటుంది. ప్రమాదాలు జరుగుతుంటాయి. త్వరగా పూర్తి చేయాల్సిన అవసరముంది.త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తోంది.

# సిపిఐ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్**



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఈనెల 27, 28, 29 తేదీల్లో బద్వేల్ లో సిపిఐ జిల్లా రాజకీయ సైందాధిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కేశవ, పార్టీ సభ్యులకు, ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు ప్రజలకు కూడు గూడు కోసం, బ్రిటిష్ వారి తో పోరాటం చేసి ప్రాణాలర్పించిన పార్టీ సిపిఐ అని అన్నారు. రైతాంగం కోసం ప్రాజెక్టుల కోసం, ప్రాణాలు బలిపెట్టిన పార్టీ అని , మన జిల్లాలో ఏ ప్రాజెక్టు కట్టాలన్న ముందుంది పోరాడిన పార్టీ, కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని లక్ష మందికి ఉద్యోగాలు కల్పించాలని, పొద్దుటూరులో పాల కేంద్రం, పేపర్ మిల్లులు, చెన్నూరులో చక్కెర ఫ్యాక్టరీ, కడప బెంగళూరు రైలు మార్గం, గిద్దలూరు నుండి పోరుమామిళ్ల మీదుగా భాకరాపేట వరకు రైలు మార్గం ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ప్రభుత్వ వంక వాగు చెరువు రస్త అసైన్డ్ దేవాదాయ భూదాన ఇనాం భూములు అన్యాకాంతం కాకుండా కాపాడడం కోసం ముందుండి పోరాటం చేస్తామని, ప్రతి పేదవాడికి ఇంటి పట్టా, బంజర భూమి తదితర అంశాల పైన ఈ జిల్లా శిక్షణ తరగతుల్లో చర్చించుకుని భవిష్యత్తు ఉద్యమముగా పోరాటం చేసి ప్రజలకు నమ్మకాన్ని కల్పిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నయ్య, సఫా, పిరయ్య, నరసింహులు, వెంకటసు బ్బయ్య, చంద్ర పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి

– షేక్ షఫీ ఉల్లాసాహెబ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు , మంత్రి అయిన నారా లోకేష్ ధైర్యాన్ని ఉదారతను రాష్ట్ర ప్రజలు వేనోళ్ళ కొనియాడుతున్నారనిఅలాంటి వ్యక్తిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి ఇవ్వాలని అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు పారిశ్రా మికవేత అన్నదాత షేక్ షఫీ ఉల్లాసాహెబ్ సోమవారం తెలిపారు. 2009 నుండి2014 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు లోకేష్ ను ఎమ్మెల్సీ చేసి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా చేశారని యువకుడు అయినా ఆయన తన విధులను సక్రమంగా నిర్వహించి ఆ శాఖకు వన్నె తెచ్చారని పంచాయతీలకు నిధులు మంజూరు చేయించి గ్రామ పంచా యతీ పాలనను గాడిలో పెట్టారని ఆయన తెలిపారు. జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 5 మంది శాసనసభ్యులకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారు. ప్రస్తుతం వారు పదవులలో లేనప్పటికీని జీవితాంతం వారు మాజీ ఉపముఖ్యమంత్రులుగా పేరు ఉంటుంది ఇదే ఐదు సంవత్సరాల పాలనలో లోకేష్ ఆటుపోటులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడ్డారని పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలిచారని ప్రజా సమస్యలను తెలుసుకునుటకు ఆయన సంవత్సరం పాటు మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని ఈ పాదయాత్రలో మహిళలతోపాటు వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. అప్పటి ప్రభుత్వం పాద యాత్రకు అనుమతి ఇవ్వకపోవడంతో ఆయన కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకొని పాదయాత్ర చేసిన ఆయన ఓపికకు సహనాన్ని చూసి ప్రతి గ్రామంలో హారతి పట్టారని షేక్ షఫీ ఉల్లా సాహెబ్ చెప్పారు. ప్రస్తుతం ఆయన గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న బాధితులని వెలికి తీసి వారి కుటుంబాలకు బాసటగా నిలిచారని . తమిళనాడు ముఖ్యమంత్రిస్టాలిన్‌తన కుమారుడైన ఉదయనిధిని ఉప ముఖ్యమంత్రి పదవిని బాధ్యతలు అప్పగించారని ప్రస్తుతం లోకేష్ ఇలాంటి మగ ధీరున్ని చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని షేక్ షఫీ ఉల్లాసాహెబ్ తెలిపారు.

# క్రీడాకారిణిలు జాతీయస్థాయిలో సత్తాచాటాలి

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆకాంక్ష






**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఖేలో ఇండియా అస్మిత అండర్–17 బాలికల ఫుట్ బాల్ లీగ్ పోటీలు మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మదనపల్లిలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో శ్రీవేద,చెంబకూరు,వశిష్ఠ,సీటీఎం చంద్రమాకులపల్లె,ఉర్దూ మున్సిపల్ స్కూల్,కన్నె మడుగు, వాల్మీకిపురం నుండి బాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిం చారు. చిన్నపుడు తను ఆడిన ఫుట్ బాల్ ఆటను గుర్తుకు తెచ్చుకొని పిల్లలు ఫుట్ బాల్ ఆట ఆడితే మనసు, శరీరం చురుకుగా, ఆరోగ్యంగా వుంటుం దని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం చేయడం మంచిదని ఆలిండియా ఫుట్ బాల్ అసోసి యేషన్, ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్లను కొని యాడారు. తరువాత క్రీడాకారులు ఫుట్ బాల్ కూడా ఆడి సందడి చేశారు. వారం రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్, మురళీధర్ తదితరులు తెలిపారు. విజేతకు రూ.50 వేలు,రన్నర్స్ జట్టు రూ.30 వేలు ప్రైజ్ మని అందివ్వనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గౌస్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంపాఠశాలప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి,క్రీడా భారతి కార్యదర్శి నరేష్ బాబు,వ్యాయామ ఉపాధ్యాయులు, దేవకమ్మ, రమేష్,భాష్, మహేంద్ర,కోచ్ మహేంద్ర, ఆంజనప్ప,ఉమ, బాలాజీ, సైషావల్లి,తెలుగుదేశం నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,రామకృష్ణ ఆచారి, పణికర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,జెసిబివేణుఆర్‌ఆర్‌వీధిబాబా,మేస్త్రి మల్లి, పూలకుంట్ల హరి,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తికి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అందజేశారు. ఈ నేపథ్యంలో సోమవారం కళాశాలలోని అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అందరూ ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడానికి ప్రధానంగా ఈ కళాశాలలోని అధ్యాపక, అధ్యాపకేతర బృందం యొక్క కృషి ఎంతైనా ఉంది. అంతేకాకుండా ఇక్కడ చదువుతున్నటువంటి



విద్యార్థులు అందరూ కూడా మంచి క్రమశిక్షణతో బాగా చదివి జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించినందుకు,అదేవిధంగా ఇక్కడ బోధిస్తున్నటువంటి అధ్యాపకులు అందరూ మంచి ఉన్నతమైన భావాలు కలిగి విద్యార్థులను తన సొంత బిడ్డల్లాగా చూసుకుంటూ ప్రభుత్వ కళాశాలలో కూడా కార్పొరేట్ కళాశాలలో లాగా బోధిస్తూ విద్యార్థుల యొక్క అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఇక్కడ ఉన్నటువంటి సిబ్బంది అందరూ ఒక్క ఫ్యామి లీలాగా ఉంటూ కళాశాల కోసం విద్యార్థుల కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లాస్థాయిలో నాకు ఈ అవార్డు వచ్చినందుకు సంతోషిస్తూ విద్యార్థులను కూడా ఇంకా భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నతమైన పదవులను అలంకరించి కళాశాలకు, అధ్యాపకులకువారితల్లిదండ్రులకు మంచి కీర్తిప్రతిష్టలు తేవాలని ఆయన కోరారు. అనంతరం కళాశాల అధ్యాపకఅధ్యాపకేతరబృందం ప్రిన్సిపాల్ దృశ్యాలతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.